
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.5, కనిష్ఠం 19.7





కామారెడ్డి కాంగ్రెస్‌లో.. కుంపటి

- నియోజకవర్గంలో బహిర్గతమైన వర్గపోరు
- తనను జైలుకు పంపడంలో పెద్ద మనిషి హస్తం
- పరోక్షంగా షబ్బీర్‌అలీపై ఆరోపణలు గుప్పిచ్చిన టీపీసీసీ సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి
- అక్రమ కేసు నమోదు చేయించారు
- మరోవైపు చంద్రశేఖర్‌రెడ్డిపై టీపీసీసీకి ఫిర్యాదు చేసిన షబ్బీర్‌అలీ అనుచరులు

కామారెడ్డి, జూలై 11(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి నియోజకవర్గంలోని అధికార పార్టీలో ముఖ్యనేతల మధ్య కుంపటి నెలకొంది. గత కొన్ని రోజులుగా అంతర్గతంగా ఉన్న వర్గ విభేదాలు తాజాగా ఒక్కసారిగా బయటపడ్డాయి. తనపై అక్రమ కేసులు నమోదు చేయించి జైలుకు పంపారంటూ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి జిల్లా సీనియర్ నేత షబ్బీర్‌అలీపై ఆరోపణలు చేయడంతో వర్గ విభేదాలు రచ్చకెక్కాయి. ఇదే సమయంలో గడ్డం చంద్రశేఖర్‌రెడ్డిపై అక్రమంగా నమోదైన కేసు విషయంలో షబ్బీర్‌అలీ అనుచరులు రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలంటూ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇప్పటికే బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో నేతల మధ్య వర్గ విభేదాలు నెలకొంటుండగా తాజాగా కామారెడ్డి నియోజకవర్గంలోనూ అధికార పార్టీ ముఖ్యనేతల్లో విభేదాలు తలెత్తడం కాంగ్రెస్‌లో చర్చనీయాంశం అయింది.

మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్నప్పటి నుంచే విభేదాలు

గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్‌ఎస్ నుంచి సస్పెండ్ అయిన గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల సమయంలో కామారెడ్డి నియోజకవర్గం నుంచి సీఎం రేవంత్‌రెడ్డి పోటీ చేసిన విషయం తెలిసిందే. దీంతో చంద్రశేఖర్‌రెడ్డి కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పని చేస్తూ వచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత కామారెడ్డి మున్సిపాలిటీలో అవిశ్వాసం నెలకొనడంతో కాంగ్రెస్ మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. షబ్బీర్‌అలీ అండతో గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి అతని భార్య గడ్డం ఇందుప్రియ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. సంవత్సరం పాటు ఆమె చైర్మన్‌గా కొనసాగారు. ఆ సమయంలోనే చైర్‌పర్సన్ ఆమె భర్త చంద్రశేఖర్‌రెడ్డి దూకుడుగా వ్యవహరించడం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంతోనే షబ్బీర్‌అలీతో విభేదాలు తలెత్తినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ క్రమంలోనే షబ్బీర్‌అలీ చంద్రశేఖర్‌రెడ్డిని గత కొన్ని రోజులుగా దూరం పెడుతున్నట్లు క్షేత్రస్థాయిలోని శ్రేణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే వీరి మధ్య విభేదాలు తలెత్తినట్లు సమాచారం.

తన అరెస్టుకు పెద్దమనిషి కారణమంటూ ఆరోపణలు

తనపై అక్రమ కేసు నమోదు చేసి రాత్రికి రాత్రి జైలుకు పంపడంలో కామారెడ్డి నియోజకవర్గంలోని ఓ పెద్ద మనిషి పాత్ర ఉందని ఆయన కుమారుడు, సోదరుడు కలిసి నాపై కుట్రలు పన్నుతున్నారంటూ టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్‌రెడ్డి పరోక్షంగా షబ్బీర్‌అలీపై తీవ్ర ఆరోపణలు చేశారు. కామారెడ్డి పట్టణ కేంద్రంలో గత పది రోజుల కిందట పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలైన జిలెటిన్‌స్టిక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని పలువురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి ఆయన సోదరుడు సురేందర్ రెడ్డి పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో నమోదు చేసి వారం రోజుల కిందట చంద్రశేఖర్‌రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. ఆయన బెయిల్‌పై విడుదలైన పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో షబ్బీర్‌అలీపై పరోక్షంగా పలు విమర్శలు చేశారు. తనపై కొన్ని రోజులుగా కక్ష కట్టాడని రాజకీయంగా అణగదొక్కేందుకే పోలీసులపై ఒత్తిడి చేసి తనపై అక్రమంగా కేసు నమోదు చేయించాడంటూ ఈ విషయమై ఇది వరకే ఆ పెద్ద మనిషిపై అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్లు చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. చంద్రశేఖర్‌రెడ్డి షబ్బీర్‌అలీపై పరోక్షంగా ఆరోపణలు చేయడంతో జిల్లా రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని రోజులుగా అంతర్గతంగా ఉన్న వర్గ విభేదాలు చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపణలతో మరింత బహిర్గతమయ్యాయి.

చంద్రశేఖర్‌రెడ్డిపై అధిష్ఠానానికి షబ్బీర్‌అలీ అనుచరుల ఫిర్యాదు?

టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని ఇటీవల పేలుడు పదార్థాల కేసులో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిం చిన విషయం తెలిసిందే. గత వారం రోజులుగా జైలుకు వెళ్లి బేయిల్‌పై రెండు రోజుల క్రితం విడుదలయ్యారు. అయితే చంద్రశేఖర్‌రెడ్డిపై జిల్లా, మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ, షబ్బీర్‌అలీ అనుచరులు పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అతని వల్ల పార్టీకి నష్టం చేకూరిందని అతనిపై క్రమశిక్షణ కింద చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కాంగ్రెస్ కమిటీ టీపీసీసీకి లేఖ అందించినట్లు సమాచారం.



రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులో ఇరికించారు

- ఓ పెద్దమనిషి వెనకుండి నడిపిస్తున్నాడు
- శ్రీవారి వెంచర్‌లో తనకు గజం భూమి లేదు
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులో తనను ఇరికించారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఓ 71 ఏళ్ల పెద్ద మనిషి వెనుక ఉండి నడిపిస్తున్నాడని అన్నారు. ఈ విషయంపై గతంలోనే హైకమాండ్‌కు వివరించానని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కేపీఆర్ కాలనీలో ఓ ప్లాట్‌లో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయని అందులో కేసులు నమోదు అయినవారు అబ్దుల్లాపూర్‌మెట్‌లో జరిగిన వెంచర్ల నుంచి పేలుడు పదార్థాలు తీసుకువచ్చామని తెలుపడంతో అక్కడ దాడులు చేసి భారీ డంప్‌ను గుర్తించామని ఆ వెంచర్ మీదేనా అని పోలీసులు ప్రశ్నించారని తెలిపారు. రెండేళ్ల కిందటే శ్రీవారి వెంచర్‌లో అమ్మకాలు జరిపి కస్టమర్లకు రిజిస్ట్రేషన్ సైతం చేశామని తెలిపారు. ప్రస్తుతం ఆ వెంచర్‌లో తనకు గజం భూమిలేదని అందుకు సంబంధించిన ప్రతీ పత్రాన్ని పట్టణ పోలీసుస్టేష

(మిగతా 8వ పేజీలో)



మాట్లాడుతున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివచరణ్‌రెడ్డి

ఎన్నికల్లో యువతకు

25 శాతం సీట్లు కేటాయించాలని కోరతాం

- ప్రభుత్వ పథకాలు ఇంటింటికీ వెళ్లి వివరించాలి
- యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ స్థాయిలో పని చేయాలి
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి

బాన్సువాడ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : రానున్న స్థానిక ఎన్నికల్లో యువతకు 25 శాతం సీట్లు కేటాయించాలని పార్టీ పెద్దలను కోరతామని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో నిర్వహించిన కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రాకతో యవజన కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీనివాస గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులైన యువత వివరాలను సేకరిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలతో పాటు యువజన నాయకులు వెన్నెముకలా నిలబడుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని, పథకాలను గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు వివరించి చెప్పాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులదేనన్నారు. గ్రామస్థాయిలో పని చేసి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగాలన్నారు. ఎవరైతే పార్టీ కోసం పని చేయకుండా ఉంటారో వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యువకుడే..

- మాజీ డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా యువకుడేనని, ఆయన పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న పని తీరును ప్రతీ యువజన కాంగ్రెస్ నాయకుడు గమనించాలని మాజీ డీసీసీబీ చైర్మెన్, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస్‌గార్డెన్స్‌లో నిర్వహించిన యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత కష్టపడి పార్టీ కోసం పనిచేస్తే ప్రత్యేక గుర్తింపు లభిస్తోందన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో కూడా పోచారం శ్రీనివాస్ రెడ్డి యువకుడిలా పని చేసి బాన్సువాడను అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ లా నిలిపారన్నారు.

14న ప్రధాన మంత్రి

జాతీయ శిక్షణ మేళా

కామారెడ్డి టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి జాతీయ శిక్షణ మేళాను ఈనెల 14న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రావణి ఐటీఐలో నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులకు శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పించడానికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐటీసీ ఫుడ్ డివిజన్, ఎల్ అండ్ టీ, వరుణ్ మోటార్స్, మహేంద్ర మోటార్స్ వంటి ప్రముఖ కంపెనీలు, ఇతర వివిధ ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటాయని తెలిపారు. ఐటీఐ పాస్ సర్టిఫికెట్, 10వ తరగతి మెమో, ఆధార్‌కార్డు, అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ జిరాక్స్ కాపీ కామారెడ్డి విద్యానగర్ కాలనీలోని ఐటీఐ కళాశాలకు తీసుకునిరావాలని తెలిపారు. మిగిలిన వివరాలకు 85004 63363, 99899 82929 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.



ఆదర్శం.. మిర్ధాపల్లి ప్రాథమిక పాఠశాల

- పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య
- తల్లిదండ్రులను ఆకర్షిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

7

శిథిలావస్థకు చేరిన జక్రాన్‌పల్లి పశువైద్య కేంద్ర కార్యాలయ భవనం

- వర్షం పడితే పెచ్చులూడిపోయి సిబ్బందిపై పడుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు

7

పాఠశాలలో ప్రమాదకరంగా గుంత

- ఒకే గదిలో విద్యాభ్యాసం.. సౌకర్యాలు కరువు
- పాఠశాలలో దోమల బెడద.. గదుల కొరత





విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

జిల్లాస్థాయి కామిక్ పోటీల నిర్వహణ

కామారెడ్డి టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యా శిక్షణ పరిశో ధన సంస్థ, సమగ్రశిక్ష కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని దేవుని పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయికామిక్ పోటీలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణు గోపాల్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పాఠశాలకు చెందిన 25 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ప్రథమ బహుమతిని సీహెచ్ సాయిచరణ్, ద్వితీయ బహుమతిని మిథున్, తృతీయ బహుమతి జ్యోతి గెలుచుకున్నారని తెలిపారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష సమన్వయ కర్తలు నాగవేందర్, కృష్ణచైతన్య, మండల విద్యాశాఖాధికా రులు యూసఫ్, ప్రవీణ్‌కుమార్, కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయుడు గంగా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నిజాంసాగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ విద్యాలయలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశం కోరే గ్రామీణ ప్రాంతాల విద్యార్థిని విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిజాంసాగర్ నవోదయ విద్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఉమ్మడి జిల్లాలోని నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల పరిధిలోని అన్ని మండలాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాంబాబు తెలిపారు. ఉమ్మడి జిల్లా వాసులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులని తెలిపారు. ఉమ్మడి జిల్లా వాసులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులని తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో రెండవ తరగతి, నాలుగో తరగతిలో పూర్తి విద్యాభ్యాసం చదివి 5వ తరగతిలో విద్యాభ్యాసం చేస్తున్న వారు అర్హులని తెలిపారు. 01.05.2015, మధ్య 31.07.2016 వారు ఉండాలన్నారు. 75 శాతం సీట్లు గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల ద్వారా భర్తీ చేయబడతాయని ప్రభుత్వ నబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ దివ్యాంగ అభ్యర్థుల కోసం రిజర్వేషన్ బాలికల విద్యార్థుల కోసం 1/3 వంతున రిజర్వేషన్ చేయబడదని వివరించారు. నవోదయ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో అప్లయ్ చేసుకునేందుకు 29.07.2025 చివరి తేది అని తెలిపారు.

ఆకుపచ్చ తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

- ఈ ఏడాది 18.02 కోట్ల మొక్కలు నాటేందుకు సిద్ధం
- ప్రకృతి అనుకూలం కావాలంటే వాతావరణం సమతుల్యం కావాలి
- ఇంటింటికీ ఆరు మొక్కలు నాటడంతో పాటు సంరక్షించాలి
- రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఆకుపచ్చ తెలంగాణే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల ప్రార్థనా సమయానికి విచ్చేసిన ఆయన విద్యార్థులు, నాయకులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం 2 కోట్ల 75 లక్షల ఎకరాలు ఉందన్నారు. ప్రకృతి మనకు అనుకూలంగా ఉండాలంటే వాతావరణ సమతుల్యత ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం 2025 వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అందులో పంచాయతీరాజ్ శాఖ 7 కోట్లు, పురపాలకశాఖ 8 కోట్లు మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నాయన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ఇంటింటికీ ఆరు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతలు కూడా చేపట్టాలన్నారు. ప్రతీ పౌరుడు విధిగా మొక్కలు నాటి వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అటవీ శాఖ అధికారులు, నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులున్నారు.

బీసీలకు రిజర్వేషన్ ఆమోదించడం హర్షనీయం



మాట్లాడుతున్న మల్లికార్జున్ అప్పశెట్కార్

మల్లికార్జున్ అప్పశెట్కార్

బిచ్కుంద, జూలై 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ అప్పశెట్కార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాడు ఎస్సీ వర్గికరణ నేడు బీసీ వర్గీకరణ ఆమోదింప చేయడం వలన అందరికి మేలు చేసే గొప్ప ఆలోచనని తెలిపారు. పీకలదాక అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. మరోవైపు అభివృద్ధి పనులు చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుంటే ప్రతిపక్షాల వరకు సత్యాలు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగనాథ్‌పటేల్, నౌషా నాయక్, నాగనాథ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన వారిని అభినందిస్తున్న ఎస్పీ

పోలీసు డ్యూటీ మీట్‌లో జిల్లాకు 11 పతకాలు

కామారెడ్డి టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో జరిగిన 2వ జోనల్ పోలీస్ డ్యూటీమీట్‌లో జిల్లాకు 11 పతకాలు వచ్చినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. శుక్రవారం పతకాలు సాధించిన వారిని ఎస్పీ అభినందించి రివార్డులు అందించారు. పతకాలు సాధించిన వారిలో గాంధారి ఎస్సై అంజనేయులు విచారణలో శాస్త్రీయ వినియోగం, లిఫ్టింగ్, ప్యాకింగ్ - ఫింగర్ ప్రింట్స్ ఫార్మర్డ్, నేరస్తుల ఫొటోగ్రఫి, ఈ విభాగంలో ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ 3 బంగారు పతకాలు విచారణలో శాస్త్రీయ వినియోగం ఫింగర్ ప్రింట్, ఫోరెన్సిక్ సైన్స్‌కు 2 వెండి పతకాలు, మద్నూర్ ఎస్సై విజయ్‌కి రెండు వెండి పతకాలు ఫోరెన్సిక్, ఫొటోగ్రఫి, ఫింగర్‌ప్రింట్ సైన్స్, బిచ్కుంద కానిస్టేబుల్ ఎస్.లక్ష్మీనారాయణ కాంస్య పతకం దర్యాప్తు (రాతపరీక్ష), పోలీస్ పోర్ట్రెట్, రాజంపేట కానిస్టేబుల్ చిరంజీవి కాంస్య పతకం కంప్యూటర్ అవగాహన, పి.రామచంద్రం ఏఆర్ కానిస్టేబుల్ వెండి పతకం విధ్వంసకాల విచ్ఛిన్నంపై తనిఖీ, ఎల్లారెడ్డి ఏఆర్ కానిస్టేబుల్ వెండి పతకం విధ్వంసకాల విచ్ఛిన్నంపై తనిఖీ అంశాలపై వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుని మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తు ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని వృత్తి నైపుణ్యం ఉన్నవారిని గుర్తించడానికి పోలీసు డ్యూటీ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

రాజీవ్‌నగర్ యూపీహెచ్‌సీకి కాయకల్ప అవార్డు

కామారెడ్డి టౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి పట్టణ కేంద్రంలోని రాజీవ్‌నగర్ యూపీహెచ్‌సీకి కాయకల్ప అవార్డు పొందినట్లు పీహెచ్‌సీ వైద్యసిబ్బంది తెలిపారు. గత మే నెలలో రాష్ట్ర కాయకల్ప బృందం సభ్యులు యూపీహెచ్‌సీ రాజీవ్‌నగర్ సందర్శించి వైద్యసేవలపై సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. 89 శాతం స్కోర్‌తో రూ.2లక్షల అవార్డుతో కాయకల్ప గుర్తింపు పొందిందని తెలిపారు. కాయకల్ప గుర్తింపు మరోసారి రావడం పట్ల వైద్యసిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

'గల్ఫ్ మృతుల కుటుంబాలకు అండగా ఉన్నాం'



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ తెలంగాణ గల్ఫ్ నాయకులు

కమ్మర్‌పల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : గల్ఫ్ మృతుల కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్ తెలంగాణ గల్ఫ్ విభాగము అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గం వారిగా వివిధ గ్రామాల్లో మృత్యువాత పడిన 165 మంది గల్ఫ్‌మృతుల కుటుం బాలను గుర్తించి వారికి రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేసిం దని శుక్రవారం కమ్మర్‌పల్లి వచ్చిన సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకెట రవి, మార్కెట్ కమిటీ సుంకెట బుచ్చన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీన్, జైడి శ్రీనివాస్ తెడ్డు రమేష్, సల్లూరి గణేష్‌గౌడ్, ప్రదీప్, అజార్, రంజీత్ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వండి'

కమ్మర్‌పల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు మండలంలో నిర్వహించిన కుటుంబ ఆర్థిక సమగ్ర సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు ఇప్పిస్తు వేతనాల విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం పీఆర్టీయూ నాయకులు కమ్మర్‌పల్లి తహసీల్దార్ జీ.ప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, అంజద్ సూల్తాన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. కమ్మర్‌పలల్లి మండలం హాసాకొత్తూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసమూర్తి ని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా నియమిస్తు రాష్ట్ర శాఖ దేశా లు జారీ చేసిందని మండల బాధ్యులు చంద్రశేఖర్ తెలిపారు. కార్య క్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు కృష్ణకుమార్, ఉపాధ్యాయులు షేఖ్ జాన్‌బాష, రాంపాల్, మాధురి, జయంతి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వన మహోత్సవం

ముప్కాల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వేంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎంఈవో రవికుమార్ శుక్రవారం మొక్కలు నాటి వన మహోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రాకేష్ యాదవ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, రామకృష్ణ పాల్గొన్నారు.

వర్ని : వర్ని మండలం జాకోరా గ్రామంలో శుక్రవారం అధికారులు వన మహోత్సవం నిర్వహించారు. గ్రామంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో మారుతి, కార్యదర్శి సాయిలు, అటవీ అధికారులు పాల్గొన్నారు.

డ్యూయల్ డెస్క్‌బెంచీల వితరణ

మోర్తాడ్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చిట్టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద రెడ్డి రూ.లక్షా 20 వేల విలువగల 25 డ్యూయల్ డెస్క్ బేంచీలను శుక్రవారం అందజేశారు. వీటిని పీడి రాజ్‌కుమార్, న్యావనంద్ గణేష్, బి.శ్యామ్‌లు పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు దయానంద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అశోక్, రవీందర్, దీపిక, శకుంతల, అనిత పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

ఆలూర్ , జున్11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మీ చెక్కులు 20 మంది లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత, గిరిజన, ఓబీసీ వర్గాలకు చెందిన కుటుంబాల యువతుల వివాహాల కోసం ఒక్కో లబ్ధిదారునికి రూ.లక్షా 116 ఆర్థిక సహాయం అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రేణుబాయి, కాంగ్రెస్ నాయకులు నీలగిరి శ్రీను, మహేష్, బీజేపీ నాయకులు మల్లయ్య, ప్రణయ్‌తేజ్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

ఆర్మూర్ రూరల్ , జున్11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పిప్రి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో శివాజీ పరిశీ లించారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే తమ ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. నర్సరీలో మొక్కల వివరాలను నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఫ్రై డే డ్రైడే కార్యక్రమాన్ని ఎంపీడీవో పరిశీలించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి మురళికాంత్ ఉన్నారు.

విద్యార్థులకు దుస్తువుల పంపిణీ

ఆర్మూర్ రూరల్ , జున్11 (ఆంధ్రజ్యోతి): . ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్‌లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేసిన ఏకరూప దుస్తువులు, పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు పెర్కిట్ విడిసి అధ్యక్షుడు బిఎన్‌బి రాజు, మోహన్, నచ్చు గంగాధర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, మాజీ కౌన్సిలర్ లిక్కి శంకర్, కోటార్మూర్ విడిసి సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు అభినందన

ఆర్మూర్ రూరల్, జున్11 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్లు ఘణనీయంగా పెంచినందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ ఎం. విజయానంద్‌రెడ్డి, అధ్యాపకులను ఇంటర్మీడియట్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ దాసరి ఒడ్డెన్న అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల గత ఫలితాలను విశ్లేషించారు. ప్రతీ రోజు కళాశాలకు విద్యార్థులు హాజరయ్యే విదంగా చూడాలని, విద్యార్థుల డ్రాప్‌ఔట్ సంఖ్యను తగ్గించాలని ఇంటర్ ఫలితాలలో అత్యధిక శాతం తీసుకురావాలని సూచించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చంద్రశేఖర్, నరేష్, శుభాష్, విజయలక్ష్మీ, గంగాధర్, లక్ష్మణ్, శ్రీనివాస్, చంద్రమోహన్, నిఖిత, రామకృష్ణ, కృష్ణమోహన్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రత్యేకాధికారి దాసరి ఒడ్డెన్న

ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

● బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో

బోధన్‌రూరల్,జూలై11(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని 28, 23 వార్డులలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల సర్వేను నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బేస్‌లెవెల్ మార్కింగ్ పూర్తయిన లబ్ధిదారుల ఖాతాలలో ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సహాయాన్ని అందజేశారా అని తెలుసుకున్నామన్నారు. వార్డుల వారీగా లబ్ధిదారులను వ్యక్తిగతంలో కలుసుకుని వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రభుత్వం గృహ నిర్మాణ నిధులను దశలవారిగా విడుదల చేస్తుందని పేర్కొన్నారు. వార్డు అధికారులతో నిరంతరం సత్సంబంధంతో ఉండి పథకం మార్గదర్శకాల ప్రకారం ప్రయోజనాలను పొందాలని లబ్ధిదారులకు సూచించారు.

కోటగిరి : ఓటరు జాబితా తప్పుల తడక గా లేకుండా పక్బందీ గా రూపొందించాలని బాన్సువాడ సబ్‌కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్మయి సూచించారు. పోతంగల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నేషనల్ ట్రైనింగ్ అండ్ ఆర్గనైజేషన్ ప్రోగ్రామ్ బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. పోలింగ్ రోజుకు ముందు పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఓటరు సమాచారం స్లిప్‌లకు ఇతరులకు ఇవ్వకుండా చూడాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ నియామలపై బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు. 18ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటుహక్కు కోసం నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, ట్రైనింగ్ అధికారులు నరహరి, అశోక్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.



రైతువేదికలో మాట్లాడుతున్న బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నిల్వ నీటిని తొలగిస్తున్న దృశ్యం

భీమ్‌గల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమం సందర్భంగా పట్టణ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి నీరు నిలువ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్‌ను వేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అలాగే తడి పొడి చెత్తను వేరువేరుగా వేయాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ నరేందర్, వార్డ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్ ఆర్టీసీ డిపో ఆకస్మిక తనిఖీ



ఆర్మూర్ డిపో సిబ్బందితో మాట్లాడుతున్న ఈడీ సాల్మాన్‌రాజ్

పెర్కిట్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోను శుక్రవారం కరీంగనర్ ఈడీ సాల్మాన్‌రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆర్మూర్ డిపో, బస్టాండ్ ఆవరణను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రవికుమార్, రీజనల్ మేనేజర్ జోష్న, అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి, సంరక్షించాలి

● వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యంరెడ్డి



మొక్కలు నాటుతున్న ఏఎంసీ చైర్మన్ ముత్యంరెడ్డి

వేల్పూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): జీవకోటి ప్రాణాలకు ప్రాణవాయువును అందించే మొక్కల ఆవశ్యకతను ఎవరి వారే గుర్తిస్తు మొక్కలు నాటాలని వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం వేల్పూర్ క్రాస్‌రోడ్డు వద్ద 63వ జాతీయ రహదారి సమీపంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏఎంసీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందిస్తు బావితరాలకు ఆహ్లాదకరమైన పర్యావరణం అందించాలన్నారు. మొక్కలవల్ల పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంతో పాటు పచ్చదనం పెరిగి సకాలంలో వర్షాలు కురుస్తాయన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, ఏఎంసీ కార్యదర్శి టి. మెర్సీ, జేఎంఎస్ మోసీన్, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

ఆర్మూర్ టౌన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మార్కెట్ యార్డులో కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌మున్నా, ఎస్‌కే బబ్లు, రవికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్ఐవీపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

బోధన్‌రూరల్,జూలై11(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్, సూపర్‌వైజర్ సుధారాణి, ఏఎన్‌ఎం సంధ్యరాణి, ఆశ వర్కర్లు రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, కారోబార్ లింగం, ఉమెన్స్ వరల్డ్ ఆర్గనైజేషన్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్సై రాజేశ్వర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఏర్గట్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఎస్సై పడాల రాజేశ్వర్‌ను శుక్రవారం మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు దేశబోయిన చిన్న సంజీవ్ నాయకులు పాల్గొన్నారు.



ఎస్సైని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



వేల్పూర్ బీసీ హాస్టల్‌లో వంట సరుకులను పరిశీలిస్తున్న డాక్టర్ వీణ

వేల్పూర్, జూన్11 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్‌లోని బీసీ వసతి గృహంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీణ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వీణ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు ధరిచేరవన్నారు. అంతకు ముందు వసతి గృహంలోని వంట గది, స్టోర్ రూంలను పరిశీలించారు. వండే పాత్రలు శుభ్రంగ ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ ఎస్తేరు, హెల్త్ అసిస్టెంట్ వేణుగోపాల్, ఏఎన్ఎం రాధిక, తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి'



మోర్తాడ్‌లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నాయకులు

మోర్తాడ్, జూన్11 (ఆంధ్రజ్యోతి): మోర్తాడ్‌లో బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న నరేష్‌కుమార్ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఘన విజయం సాధించాలని, అందుకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని బీజేపీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు శివానంద్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. త్వరలో జరుగనున్నా సంస్థాగత ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త క్రమశిక్షణతో కృషి చేయాలని కోరారు. సమావేశంలో బీజేపీ నాయకులు బోగ దేవేందర్, అనిల్, పోరం ప్రకాష్, జైడి గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తీగెల రమేష్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, మురళిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్ కళాశాలను సందర్శించిన డీఐఈవో



లెక్చరర్‌తో మాట్లాడుతున్న డీఐఈవో ఒడ్డెన్న

మోర్తాడ్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్పెషల్ అధికారి దాసరి ఒడ్డెన్న, జిల్లా అకాడమిక్ మానిటర్ నర్సయ్య సందర్శించారు. ఈ సందర్భంగా లెక్చరర్‌లతో మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలని, డ్రాప్‌అవుట్ తగ్గించాలని సూచించారు. విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి మంచి విద్యాబోధన బోధించాలని సూచించారు. అనంతరం వారు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి. గంగాధర్, లెక్చరర్లు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన

ఆర్మూర్ టౌన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అశోక్‌నగర్, అరుంధతినగర్ యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో మహిళలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా శుభ్రత పాటించాలని, ఇంటిలోకి దోమలు రాకుండా దోమ తెరలు వాడాలని, దోమల నివారణపై అవగాహన కల్పించారు. ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని డెంగ్యూ వ్యాధి లక్షణాలను తెలిపి చికిత్సకు సంబంధించి విషయాలు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ప్రదీప్, సబ్ యూనిట్ ఆఫీసర్ సాయి, హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, ఏఎ న్ఎం రాజవ్వ, ఆశలు పద్మ, కవిత, సాగర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

ఏర్గట్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన నవాబ్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారం బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ ఆర్థిక సహాయం కింద 5వేలు, మునిమానిక్యం సునీల్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా వారికి కుటుంబానికి 5వేలు ఆర్థిక సహాయాన్ని పంపంగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబాలకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్, గడ్డం జీవన్, పన్నాల నర్సారెడ్డి, రాజారం సహదేవ్, మేకల సాయన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఏర్గట్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని 8 మందికి 2లక్షల12500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరీ కాగా అట్టి చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో లబ్ధిదారులను నాయకుల చుట్టూ తిప్పుకోకుండా ప్రభుత్వం పథకాలను నేరుగా వారి ఇంటికే వెళ్లి అందజేశారని తెలిపారు. చెక్కుల మంజూరు కృషిచేసిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్, గడ్డం జీవన్, పన్నాల నర్సారెడ్డి, బద్దం లింగారెడ్డి, ముస్కు మోహన్, మేకల సాయన్న, మునిమానిక్యం అజయ్, సాయికుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నోట్‌బుక్‌లు, పెన్నుల పంపిణీ

వర్ని, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని వడ్డేపల్లి జడ్పీ హైస్కూల్ 2001-02 పదోతరగతికి చెందిన పూర్వవిద్యార్థులు శుక్రవారం నోట్‌బుక్‌లు, పెన్నులు అందజేశారు. పూర్వవిద్యార్థి బాణోత్ రమేష్, సైనిక ఉద్యోగ విద్యార్థి వడ్ల భాస్కర్, విద్యుత్ ఉద్యోగి దండ్ల రాజు, కాంట్రాక్టర్ శ్రీనివాస్, పీఈటీ, శ్రీను, మొబైల్ షాప్ గణేష్ తదితరులు ఈ కార్యక్రమం చేపట్టారు. 250 మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. పాఠశాలలో తాము చదువుకున్న రోజులు గుర్తుకొస్తున్నాయని క్రమశిక్షణ సంస్కారం, విద్యా బుద్ధులను నాటి గురువులు అలవర్చారని పూర్వవిద్యార్థులు గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నవీపేట,జూలై11(ఆంధ్రజ్యోతి): మండలంలోని బినోల జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం పీఆర్‌టీయూ సభ్యత్వనమోదు చేపట్టారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు సభ్యత్వ నమోదును స్వీకరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు వీ.మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు భూమయ్య, శివ కుమార్, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

నవీపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో గంటల ప్రతిపాదికన నియామకం కోసం టీజీటీ, పీజీటీ పోస్టులభర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు. పీజీటీ తెలుగు పోస్టుకు ఎంఏ తెలుగు బీఈడీ, టీజీటీ మ్యాథ్ పోస్టుకు ఎమ్మెస్సీ మ్యాథ్ బీఈడీతో పాటు టెట్ క్వాలిఫై ఉండాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు తమ బయోడేటాతో విద్యార్హత జిరాక్స్‌లు తీసుకుని ఈ నెల 14 సోమవారం రోజున పాఠశాలలో జరిగే ఇంటర్వ్యూకు హజరుకావాలని కోరారు.

గోదావరి జలాలతో అభిషేకం

నవీపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి): వర్షాలు బాగా కురువాలని కోరుతూ శుక్రవారం మండలంలోని బినోలలో గోదావరి జలాలతో గ్రామ దేవతలకు అభిషేకం నిర్వహించారు. పలువురు గ్రామస్థులు గోదావరి నుండి బిందెలతో జలాలను తీసుకువచ్చి గ్రామంలో ఉన్న ఆలయాలలో దేవత మూర్తులకు అభిషేకం నిర్వహించారు. వర్షాలు బాగా కురిసి పాడిపంటలు చల్లగా ఉండాలని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

నవీపేట,జూలై11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చొరవతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు 4.30లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భగవాన్, మోస్రా సాయిరెడ్డి, గంగాధర్, గోపాల్, సాయన్న, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

నవీపేట,జూలై11(ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లి ఎస్ఎస్ఆర్ సీబీఎస్ఈ పాఠశాలలో శుక్రవారం హెడ్ బాయ్, హెడ్ గర్ల్ స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి చదివే ముగ్గురు బాలురు, ఐదుగురు బాలికలు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికల పోటీలలో పాల్గొన్నారు. పాఠశాలలో 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదివే విద్యార్థిని, విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కార్యక్రమంలో సీఈవో హరిత మారయ్య గౌడ్, ప్రిన్సిపాల్ భాస్కర్, డైరెక్టర్ హర్షిత్ గౌడ్, సెంటర్ హెడ్ శ్రావణి ప్రియ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కల్లూర్‌లో బోనాల పండుగ

కోటగిరి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలోని కల్లూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఆషాడమాసంను పురస్కరించుకుని శుక్రవారం బోనాల పండుగ నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు బోనాలు ఎత్తుకుని రేణుకా ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. బోనాల సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు నేర్పాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో లోల శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలను ధ్వంసం చేసిన వారిపై కేసు

కోటగిరి,జూలై11(ఆంధ్రజ్యోతి): మండలంలోని హరిలాల్ తండా ప్రభుత్వ పాఠశాలను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు కోటగిరి ఎస్ఐ సునీల్ తెలిపారు. సుద్దులం తండా గ్రామానికి చెందిన శంకర్ వర్ని మండలం సేవాలాల్ తండాకు చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తులు పాఠశాల గోడలు, స్లాబ్‌ను ధ్వంసం చేశారు. ఉపాధ్యాయులు వారిస్తున్నా పాఠశాల స్థలం తమదేనంటూ గోడలు ధ్వంసం చేశారు. ఈ విషయమై ప్రధానోపాధ్యాయురాలు సుల్తానా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

'పరిసరాల పరిశుభ్రతను పాటించాలి'

కోటగిరి,జూలై11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని మాలివాడ, ఎస్సీ కాలనీ, జరీనా కాలనీ, వినాయక్‌నగర్‌తో పాటు పలు కాలనీల్లోని ఇళ్లలో చాలాకాలంగా నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సూచించారు. తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. నీరు నిలిచిన ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేశారు.

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు



రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన దృశ్యం

రుద్రూరు, జూలై11(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డిని శుక్రవారం మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు, జిల్లా కార్యవర్గసభ్యులు సున్నం సాయిలు, ప్రశాంత్ గౌడ్, ఇల్లెమ్ శంకర్, రుద్రూరు మండల అధ్యక్షులు అలపాటి హరికృష్ణ, కటిక రామ్, రాజు, కృష్ణం రాజు, కుమ్మరి గణేష్, బోజిగొండ అనిల్, వివిధ ఆరు మండలాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రుద్రూరు తహసీల్దార్‌గా సురేందర్ నాయక్



రుద్రూరు,జూలై11(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల తహసీల్దార్‌గా సురేందర్ నాయక్‌ను నియమిస్తూ నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. గతంలో రుద్రూరు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన బి.తారాబాయి తాత్కాలిక సెలవుపై వెళ్లడంతో ఆమె స్థానంలో రుద్రూరు ఉప తహసీల్దార్‌గా పనిచేస్తున్న పీ.సురేందర్ నాయక్‌కి తహసీల్దార్ పూర్తి బాధ్యతలు అప్పజెప్పారు. శుక్రవారం రుద్రూరు మండల సమీకృత సముదాయ భవనం నందు తహసీల్దార్ కార్యాలయంలో సురేందర్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు.

మద్యం మత్తులో కాలువ గట్టు నుంచి జారిపడి వ్యక్తి మృతి

రుద్రూరు,జూలై11(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండలం అక్బర్‌నగర్ గ్రామానికి చెందిన మేత్రి రవి(35) అనే వ్యక్తి గురువారం సాయంత్రం కాలకృత్యాలకు వెళ్లి మద్యం మత్తులో పొలం కాలువ గట్టు నుంచి జారిపడి మృతిచెందినట్లు ఎస్ఐ సాయన్న పేర్కొన్నారు. మృతుని భార్య మేత్రి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయన్న వెల్లడించారు.



గూడ్స్ నుంచి లారీలోకి యూరియా బస్తాలను తరలిస్తున్న కూలీలు

జిల్లాకు చేరిన యూరియా బస్తాలు

● డిచ్‌పల్లి రైల్వే స్టేషన్ గూడ్స్ రైలు నుంచి లారీల్లో తరలింపు

● తీరనున్న రైతుల కష్టాలు

డిచ్‌పల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొన్ని రోజులుగా యూరియా ఎరువుల కొరత ఉండటంతో ఇబ్బందులు పడ్డ రైతన్నలకు సమస్య తీర్చేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంతో శుక్రవారం యూరియా ఎరువుల బస్తాలు జిల్లాకు చేరాయి. రైల్వే గూడ్స్ డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌కు చేరింది. దీంతో ఉదయం వేకువ జామున నుంచే రైల్వే గూడ్స్ నుంచి లారీల్లో డంప్ చేసి యూరియా జిల్లా కేంద్రంతో పాటు జిల్లా నలు మూలలకు తరలించారు. కొద్ది రోజులుగా ఎరువుల కొరతతో ఇబ్బందులు పడ్డ రైతులకు ఈ యూరియాతో కొంత ఉపశమనం పొందనున్నారు. పూర్తిస్థాయిలో రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.



ఎరువుల బస్తాల తరలింపు తరలివచ్చిన లారీలు

ఆదర్శం.. మిర్ధాపల్లి ప్రాథమిక పాఠశాల

● పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య ● తల్లిదండ్రులను ఆకర్షిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు



మిర్ధాపల్లి ప్రభుత్వ పాఠశాల

ఆలూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండలం మిర్ధాపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ఎన్నో పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోంది. 2016కు ముందు అతికొద్ది మంది విద్యార్థులతో పాఠశాల నడిచేది. కానీ 2016 తర్వాత ఇంగ్లీష్ మీడియం ప్రారంభించి ఎల్‌కేజీ, యుకేజీ క్లాసులలో విద్యార్థులను చేర్చుకున్నారు. ఇంగ్లీష్ మీడియం బోధనకు తల్లిదండ్రులు, గ్రామస్థులు సహకరించి ఆర్థిక సహాయాన్ని అందించి విద్యా వలంటీర్లను నియమించారు. దీంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 200కు పైగా చేరింది. అంతేకాకుండా ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపవద్దని ఒక నిబంధనను విధించుకుని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఇతర గ్రామాల నుంచి కూడా విద్యార్థులు వచ్చే విధంగా ప్రయత్నాలు చేశారు. ఈ రకమైన ప్రయత్నంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ పాఠశాలలో గతంలో చదివిన వారు సైతం ఈ పాఠశాల అభివృద్ధికి తమ సహాయం చేశారు. గ్రామానికి చెందిన ఐపీఎస్ అధికారి గంగారెడ్డి చొరవతో హైదరాబాద్‌కు చెందిన ఇంజనీర్ విత్‌అవుట్ బార్డర్ ట్రస్ట్ వారు డిజిటల్ క్లాసులు ఏర్పాటుకు సరిపడా ప్రొజెక్టర్, ఇతర పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చారు. ప్రస్తుతం ఎల్‌కేజీ నుంచి 5వ తరగతి వరకు డిజిటల్ తరగతులను బోధిస్తున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం దాత వినయ్‌రెడ్డి వాటర్ ప్యూరి ఫైర్ విరాళంగా అందజేశారు. విద్యార్థులు ఆడుకోవడానికి గ్రామ అభివృద్ధి కమిటీ వారు ఆట స్థలాన్ని సైతం సమకూర్చారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులతో కలిసి ఇంగ్లీష్‌లోనే మాట్లాడాలన్న నిబంధన విధించడం ద్వారా ఇంగ్లీష్ నైపుణ్యాన్ని సంపాదించారు. పాఠశాల నిర్వహణకు గ్రామస్థులు సైతం తమ సహాయ సహకారాలు అందిస్తున్నారు. స్కూల్ డే, అనేక సాంస్కృతిక కార్యక్రమాలను సైతం ఎంతో ఘనంగా జరుపుతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరెన్నో పాఠశాలలు కూడా ఇలాంటి పాఠశాల మాదిరిగా అభివృద్ధి చెంది ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని చెప్పకనే చెబుతున్నారు.

అందరి కృషితో పాఠశాల అభివృద్ధి



● టి. సాయిరెడ్డి, మిర్ధాపలి

మా గ్రామంలో పాఠశాలను సందర్శించినప్పుడు చాలా శిథిలావస్థలో కనిపించింది. ఇదిలా జరిగితే మేము చదివిన పాఠశాల మూసివేసే ప్రయత్నం జరుగుతుందని, ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను పంపకుండా మేమంతా కలిసి చందాలు పోగు చేశాము. విద్యా వలంటీర్లను పెట్టుకుని, సరిపడా అటెండర్లను పెట్టుకొని వారికి జీతాలను మేమే ఇచ్చి, ప్రభుత్వ విద్యను కాపాడడానికి మేము చేసిన ప్రయత్నం ఫలితాలను ఇచ్చింది. మా పిల్లలు కూడా ఇదే పాఠశాలలో చదివి ఇప్పుడు పై చదువులు చదువుతున్నారు.

గ్రామస్థుల సహకారం ఎంతో ఉంది..

● రాజశ్రీ ప్రధానోపాధ్యాయురాలు



మా పాఠశాల ఇంత అద్భుతంగా పని చేయడానికి కారణం గ్రామం యువత, గ్రామ ప్రజలు. పిల్లల ప్రోత్సాహం వల్లనే మేము ఇంత విజయవంతంగా మా పాఠశాలను నడుపుతున్నాం. మాకు ఉన్న సమస్య ఏమిటంటే అటెండర్ సమస్య ఉంది. అదే విధంగా తరగతి గదుల కొరత ఉంది. వీలు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరత ఉంది. మేము మా పై అధికారులకు విన్నవించాము. వారు మా సమస్య తీరుస్తామని మాటిచ్చారు.



కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రాంగణంలో ప్రమాదకరంగా మారిన నీటి గుంత



గదుల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినులు

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో

ప్రమాదకరంగా మారిన గుంత

● ఒకే గదిలో విద్యాభ్యాసం.. సౌకర్యాలు కరువు

● పాఠశాలలో దోమల బెడద.. గదుల కొరత

బోధన్‌రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రాంగణంలో గతంలో మొరం తవ్వకాలు చేపట్టడంతో అక్కడ గుంత ప్రమాదకరంగా మారింది. గుంతను పూడ్చాలని అనేక మార్లు ఉన్నతాధికారులకు ప్రిన్సిపాల్ హిమబిందు విన్నవించిన పట్టించుకునే వారే కరువయ్యారు. అనుకోకుండా జరగారని సంఘటన జరిగితే బాధ్యతలు ఎవరని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించారు. ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు పాఠశాల ప్రాంగణంలోకి చేరడంతో పాఠశాల చిన్న చెరువులా తలపిస్తుంది. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా గుంతను సందర్శించి పూడ్చాలని కోరుతున్నారు.

● గదుల కొరత.. దోమల బెడద

కస్తూర్బా గాంధీ పాఠశాలలో గదుల కొరత ఉండడంతో ఒకే తరగతి గదిలో విద్యార్థులు చదువుతో పాటు అసౌకర్యాల మధ్య ఉంటున్నారు. తరగతి గదులోనే రాత్రిపూట విద్యార్థులు అక్కడే బస చేస్తున్నారు. అదనపు తరగతి గదులు నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

పాఠశాలలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు గదులు సరిపోకపోవడంతో ఒకటే గదిలో అసౌకర్యాల మధ్య చదువుకుంటున్నారు. పాఠశాల ప్రాంగణం పైభాగంలో మొరం తవ్వకాలు జరిగేవి. వర్షానికి మొరం పాఠశాల ప్రాంగణానికి చేరుకుంది. పాఠశాలకు వర్షపు నీరు చేరడంతో దోమలు తీవ్రంగా వ్యాపిస్తున్నాయి. దోమల బెడదతో విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థినుల సౌకర్యార్థం దోమ తెరలను ఇప్పించాలని విద్యార్థినులు కోరుతున్నారు. ఉదయం చదువులు అయిపోగానే సాయంత్రం అదే రూమ్‌ల్లో బెంచీలు జరిపి బస చేస్తున్నారు. పాఠశాలకు అవసరమైన తరగతి గదులు నిర్మించాలని విద్యార్థినులు కోరుతున్నారు. పాఠశాల ప్రాంగణంలో గతంలో మొరం తవ్వకాలు చేపట్టడంతో గుంత ప్రమాదకరంగా మారింది. గుంతను పూడ్చాలని అనేకమార్లు ఉన్నతాధికారులకు ప్రిన్సిపాల్ విన్నవించిన పట్టించుకునే వారే కరువయ్యారు. ఎటువంటి అనుకుని సంఘటన జరగముందే ప్రమాదకరంగా మారిన నీటిగుంతను పూడ్చాలని విద్యార్థులు కోరుతున్నారు. వర్షకాలంలో వర్షపు నీరు పాఠశాల ప్రాంగణంలోకి చేరడంతో బురదమయంగా మారి పాఠశాల చిన్న చెరువులా కనిపిస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల ప్రాంగణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అదనపు తరగతి గదులు నిర్మించాలని, ప్రమాదకరంగా మారిన నీటిగుంతను పూడ్చివేయాలని కోరుతున్నారు. పాఠశాల ప్రాంగణంలో ప్రమాదకరంగా మారిన నీటి గుంతలో నీరు నిల్వడంతో దోమల బెడద అధికంగా మారింది. సాయంత్రం అయిదంటే చాలు దోమలు గుయ్ గుయ్ అంటూ తిరుగుతున్నాయి. వెంటనే ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం దోమ తెరలను ఇప్పించాలని, కిటికిలకు జాలీలను ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.



విద్యార్థుల వస్తువుల మధ్య విద్యా బోధన దృశ్యం

● బిల్డింగ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి..

కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న కొత్త బిల్డింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగ్ కొన్ని రోజులుగా అసంపూర్తిగా ఉన్న ప్రస్తుతం కొనసాగుతున్న పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరగా విద్యార్థులకు సౌకర్యవంతమయ్యేలా పూర్తి చేయాలి. కొన్నేళ్లుగా బిల్డింగ్ నిర్మాణ పనులు కొనసాగుతున్న ఇంకా నిర్మాణ పనులు రంగుల పనులు కొనసాగుతున్నాయి. త్వరగా బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి.

● సరిపడా గదులు లేక ఇబ్బందులు

అమూల్య, ఇంటర్ ఫస్ట్ ఇయర్, బోధన్



తమ పాఠశాలలో ఉపాధ్యాయ బృందం విద్యాభ్యాసం బాగున్నా పాఠశాల పూర్తయిన తర్వాత సరిపడ గదులు లేక ఈ తరగతి గదుల్లోనే అసౌకర్యాల మధ్య బస చేస్తున్నాం. సంబంధిత అధికారులు స్పందించి అదనపు తరగతి గదులను నిర్మించాలి.

● మొరం కొట్టుకురావడంతో బురదమయం

కే.దీపిక, ఇంటర్ ఫస్ట్ ఇయర్ బైపీసీ, బోధన్



వర్షకాలంలో పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీటితో పాటు మొరం కొట్టుకురావడంతో బురదమయంగా పాఠశాల ప్రాంగణం మారుతుంది. పాఠశాల నుండి బయటకు వెళ్లాలన్న, లోపలికి రావాలన్న అనేక ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. పాఠశాల గదుల్లోనే పెట్టెలు, బాక్స్‌లు, ఇతర వస్తువులు తరగతి గదిలోనే పెట్టుకోవాల్సి వస్తుందని దీని వల్ల విద్యార్థులందరికీ అసౌకర్యం ఉంది.

● నిర్మాణ పనులు త్వరగా పూర్తయితే విద్యార్థినులకు సౌకర్యవంతం

హిమబిందు, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్, అమ్దాపూర్



బిల్డింగ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తయితే విద్యార్థినులకు సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రమాదకర గుంతను సంబంధిత అధికారులు స్పందించి పూడ్చాలి.

శిథిలావస్థకు చేరిన జక్రాన్‌పల్లి ప్రాథమిక

పశువైద్య కేంద్ర కార్యాలయ భవనం

● వర్షం పడితే పెచ్చులూడిపోయి సిబ్బందిపై పడుతున్న వైనం ● పట్టించుకోని అధికారులు

జక్రాన్‌పల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పశు వైద్య భవనం ఏళ్ల క్రితం నిర్మించగా ప్రస్తుతం ఆ భవనం శిథిలావస్థకు చేరింది. జక్రాన్‌పల్లిలో ఉన్న ప్రాథమిక పశువైద్య కేంద్ర కార్యాలయ భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థలోకి చేరింది. ఈ భవనం కూలి పోయే స్థితికి చేరుకుంది. మండల కేంద్రం లోని జక్రాన్‌పల్లితో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పశువులకు, జీవాలకు రోగాలు వస్తే చికిత్స చేయించడానికి పశువులను తీసుకు వస్తుంటారు. కొన్ని సందర్భాల్లో పశువైద్య సిబ్బంది రైతుల ఇంటి వద్దకు వెళ్లి పశువులకు చికిత్స చేస్తారు. ప్రస్తుతం జక్రాన్‌పల్లిలో ఉన్న పశువైద్య భవనం శిథిలావస్థకు చేరి కూలి పోయే స్థితిలో ఉంది. నాలుగు అక్టోబర్ 1974లో ఈ పశు వైద్య భవనాన్ని నిర్మించి ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ భవనంలో విధులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం అయినందున వర్షాలు పడడంతో ఈ భవనంపై కప్పు పెచ్చులు ఊడిపోయి పడుతున్నాయి. వరండ, రెండు గదులలో పై కప్పు పెచ్చులు ఊడిపోయి సిబ్బందిపై పడ్డాయని తెలిపారు. వర్షాకాలం వర్షాలు కురవడంతో ఈ పశు వైద్య భవ నంలో ఉన్న బీరువా, ఫైళ్లు, ఇతర వస్తువులు తడిసి పోతున్నాయి. నూతన భవన నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధి అధికారులు స్పందించి శిథిలావస్థలోకి చేరిన జక్రాన్‌పల్లి ప్రాథమిక పశువైద్య కేంద్ర నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.



శిథిలావస్థలోకి చేరిన జక్రాన్‌పల్లి ప్రాథమిక పశువైద్య భవనం



పెచ్చులూడిపోయిన పై కప్పు భవనం దృశ్యం

నూతన పశు వైద్య భవన నిర్మాణానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

\- హర్షిత, పశువైద్యాధికారిణి, జక్రాన్‌పల్లి



జక్రాన్‌పల్లిలో శిథిలావస్థలోకి చేరిన ప్రాథమిక పశువైద్య కేంద్ర కార్యాలయ భవనం పూర్తిగా శిథిలావస్థలోకి చేరగా నూతన భవన నిర్మాణానికి నిధుల మంజూరుకు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున భవనం పూర్తిగా ఉరుస్తుంది. దీంతో పశువైద్య భవనంలో ఉన్న ఫైల్‌లు, ఇతర వస్తువులు తడిసిపోతున్నాయి. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి పనులను చేపట్టాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

టైలరింగ్, మగ్గం శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డిచ్‌పల్లి వారి ఆధ్వర్యంలో జూలైలో ప్రారంభమయ్యే టైలరింగ్, మగ్గం ఉచిత శిక్షణలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ రవికుమార్ తెలిపారు. ఈ ఉచిత శిక్షణ 31 రోజులు ఉంటుందని, శిక్షణ సమయంలో ఉచిత భోజనం, హాస్టల్ వసతి కూడా ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన మహిళా అభ్యర్థినులు, 19 నుంచి 45 ఏళ్లలోపు ఉండి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల గ్రామీణ ప్రాంత మహిళలు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని డైరెక్టర్ కోరారు. ఆసక్తి గల వారు ఆధార్, రేషన్ కార్డు, పదో తరగతి మె మో, 5 ఫోటోలు, తీసుకొచ్చి డిచ్‌పల్లి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. వివరాలకు 08461 295428, నంబర్‌కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు

12 గంటలకే అంగన్‌వాడీ భవనానికి తాళం

జుక్కల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం పక్కన ఎస్సీ కాలనీలో గురువారం రోజు ఉదయం 12 గంటలకు అంగన్‌వాడీ పాఠశాలకు తాళం వేసిన టీచర్ ఇంటికి వెళ్లి పోయింది. అంగన్‌వాడీకి వచ్చిన విద్యార్థులకు ప క్కన ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులను కూర్చుండబెట్టి బోధకురాలు ఇంటికి వెళ్లింది. గురువారం రోజు గురు పౌర్ణమి ఉండటంతో అంగన్‌వాడీ టీచర్ 10 గంటలకు వచ్చి 12 గంటలకు ఇంటికి వెళ్లిందా ఇంటికి వెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. జుక్కల్ మండలం కర్ణాటక మహారాష్ట్ర సరిహద్దులో ఉండ టంతో సంబంధిత అధికారులు నిఘా లేకపోవడంతో అంగన్‌వాడీ టీచర్లు విధులకు డుమ్మా కొడుతున్నట్లు బహిరంగ ఆరోపణ వినిపిస్తున్నాయి. కేవలం 25 కిలో మీటర్ల దూరంలో మద్నూర్ సీడీపీవో పర్య వేక్షణ లేకపోవడంతో జుక్కల్ మండలంలో అంగన్ వాడీ టీచర్లు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని జుక్కల్ గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అంగన్‌వాడీ పాఠశాలను తనిఖీ చేసి పిల్లలకు పౌష్టికాహారం, విద్య నేర్పించాలని గ్రామ పెద్దలు కోరారు.



అంగన్‌వాడీ పాఠశాలకు తాళం

టీయూ లైబ్రరీకి పుస్తకాలు అందజేత

డిచ్‌పల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రొ.కొలకలూరి ఇనాక్ రచించిన తెలుగుసాహిత్య పుస్తకాలను టీయూ సీనియర్ తెలుగు విభాగం అధ్యాపకుడు ప్రొ.డప్పు కనకయ్య శుక్రవారం తెలంగాణ వర్సిటీ సెంట్రల్ లైబ్రేరియన్ సత్యనారాయణకు అందజేశారు. ఈ నూతన తెలుగు సాహిత్య పుస్తకంతో విద్యార్థులు మరెన్నో నూతన విషయలు తెలుసుకోవచ్చునని కనకయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు డా. లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై సీసీ కెమెరాలు

జుక్కల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండలం కేమ్‌రాజ్ కల్లాలి చౌరస్తా వద్ద 161 జాతీయ రహదారిపై అధికారులు సీసీ కెమెరాలను బిగించారు. ప్రమాదాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలో నమోదైన ఫొటోల ఆధారంగా వివరాలు సేకరించవచ్చని అధికారులు తెలిపారు. అదేవిధంగా అధిక వేగంతో వెళుతున్న వాహనాలను గుర్తించి పెనాల్టీ విధిస్తామని పోలీసులు తెలిపారు. జాతీయ రహదారిపై వెళ్లే వాహన యజమానులు అధిక స్పీడ్ వెళ్లకుండా ప్రమాదాలకు గురి కాకుండా అప్రమత్తంగా వెళ్లాలని జాతీయ రహదారి సంబంధిత అధికారులు తెలిపారు.

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాయకుల హర్షం

మద్నూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించడంపై మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరాస్ సాయిలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మద్నూర్ మార్కెట్ యార్డులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం 2018ను సవరించి ఆర్డినెన్స్ తేవడం ద్వారా ఈ రిజర్వేషన్‌లు వర్తింప చేస్తారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాంపటేల్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కొండ గంగాధర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పరమేష్ పటేల్, సీనియర్ నాయకులు హనుమాన్లు స్వామి, కర్ల సాయిలు, రమేష్, మాజీ సరంచ్ సంతోష్, తదితరులు ఉన్నారు.

'కష్టపడి ఉన్నతస్థాయికి ఎదగాలి'

సదాశివనగర్, జూలై 11(ఆంధ్రజ్యోతి): ట్రిపుల్ ఐటీలో స్థానం సాధించడం చాలా గర్వకారణమని పద్మాజీవాడి కమిటీ అధ్యక్షుడు ఆనంద్ అన్నారు. పద్మాజీవాడి ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీలో స్థానం సంపాదించడం పట్ల విద్యార్థులను శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వీడీసీ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ పట్టుదలతో సీటు సంపాధించిన విద్యార్థులు అదే పట్టుదలతో మరింత కష్టపడి జీవితంలో మరింత ఉన్నత స్థానంలో నిలవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, వీడీసీ కార్యదర్శి ఎల్లారెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఆలయానికి రూ.22 వేల విరాళం అందజేత

దోమకొండ, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని చాముండేశ్వరీ అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ముత్తగారి సాయాగౌడ్ కుమారులు శిరీష్‌గౌడ్, రాహుల్‌గౌడ్ శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సిద్ధారెడ్డికి రూ.22 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆదివారం పెద్దఎత్తున నిర్వహించే బోనాల పండుగకు ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్షలు

దోమకొండ, జూలై 11(ఆంధ్రజ్యోతి): దోమకొండలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు తిరుమల్ గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'జాతీయ కుటుంబ భద్రత పథకాన్ని వినియోగించుకోవాలి'

భిక్కనూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): జాతీయ కుటుంబ భద్రత పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాల సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కుటుంబ ఆదాయాన్ని అందించే వ్యక్తి ఎలాంటి కారణం చేతనైనా కానీ మరణిస్తే కేంద్ర ప్రభుత్వం తరుపున రూ.20వేలు ఆ కుటుంబానికి అందించామన్నారు. దారిద్రరేఖకు దిగువన ఉండి తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతిఒక్కరు ఈ పథకానికి అర్హులని తెలిపారు. మరణించిన వ్యక్తి మరణ ధృవీకరణ పత్రంతో తహసీల్దార్ కార్యాలయంలో నేరుగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యారంగంలో పెరిక విద్యార్థులు ముందుండాలి

దోమకొండ, జూలై 11(ఆంధ్రజ్యోతి): విద్యా రంగంలో పెరిక విద్యార్థులు ముందుండాలని జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు కుంచాల శేఖర్, దోమకొండ అధ్యక్షుడు మర్రి శేఖర్, కార్యదర్శి బొడకుంటి తిరుపతి అన్నారు.దోమకొండ పెరిక సంఘం ఆధ్వర్యంలో ఈ యేడాది పదవతరగతి, ఇంటర్, డిగ్రీ, ఎంబీబీఎస్‌లో ఉత్తమ ప్రతిభచూపి అధిక మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులను సంఘ సభ్యులు సన్మానించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిక విద్యార్థులు విద్యారంగంలో ముందుండాలని, అందుకు అవసరమైన సహాయ, సహకారాలు ఇచ్చేందుకు సంఘం ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. విద్యతో పాటుగా ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని, రాజకీయాల్లో సైతం తమ సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాద బీమాపై రైతులకు అవగాహన

లింగంపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శెట్పల్లిసంగారెడ్డి పీఏసీఎస్ పరిధిలోని రైతులకు శుక్రవారం ఎన్‌డీసీసీబీ అధికారులు ప్రమాదబీమాపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంక్‌మేనేజర్ కుమారస్వామి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సురక్షబీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాలపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్‌సీ ప్రమోద్‌గౌడ్, పీఏసీఎస్ సీఈవో శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ రాకేష్‌గుప్తా, సహకార సిబ్బంది ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్డీవోను సన్మానించిన రేషన్ డీలర్ల సంఘం నాయకులు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో పార్థసింహారెడ్డిని శుక్రవారం జిల్లా రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగం సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి పదోన్నతలు పొందుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్‌లోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు విఠల్‌గౌడ్, చంద్రయ్య, నహీం, కిషన్, వెంకట్, నర్సింలు, శ్రీనివాస్, శివకుమార్, సంతోష్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి సీఐగా బాధ్యతలు స్వీకరించిన రాజిరెడ్డి


బాధ్యతలు స్వీకరిస్తున్న సీఐ రాజిరెడ్డి

ఎల్లారెడ్డి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి సీఐగా రాజిరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డిలో పనిచేసిన సీఐ రవీందర్ నాయక్ హైదరాబాద్ ఐజీపీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ రాజిరెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో ప్రజలు సహకరించాలని గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రయా ణికులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని పేర్కొన్నారు.

జిల్లా వ్యవసాయాశాఖాధికారిగా మోహన్‌రెడ్డి రాక


డీఏవో మోహన్‌రెడ్డి

కామారెడ్డిటౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యవసాయాశాఖాధికారి గా(డీఏఓ) మోహన్‌రెడ్డి రానున్నారు. వికారాబాద్ నుంచి కామారెడ్డికి బదిలీపై జిల్లాకు రానున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన తిరుమలప్రసాద్ నిజామాబాద్‌కు బదిలీ అయ్యారు.

మొక్కలు నాటి సంరక్షించాలి


చిల్లర్గిలో అటవి స్థలంలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

● ఏఎంసీ వైస్‌చైర్మన్ కృష్ణారెడ్డి

పిట్లం జులై 11(ఆంధ్రజ్యోతి): వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పతిఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని ఏఎంసీ వైస్‌చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం వనమహోత్సవంలో అటవీశాఖ ఆధ్వర్యంలో చిల్లర్గి గ్రామ శివారులోని అటవీశాఖ స్థలంలో ఎఫ్ఆర్వో నాయకులతో, పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులు తయారుచేసిన బంతుల మొక్కలను అటవీ ప్రాంతంలో పెట్టినారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో రవికుమార్ మాట్లాడుతూ మనం నాటిన మొక్కలె నేటి తరానికి వృక్షాలుగా మారుతాయని, వృక్షాల వలన కలిగే లాభాలను విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మురళీధర్‌గౌడ్, డీఆర్వో రఘు, అటవీశాఖ అధికారులు అభి లాష్, సంతోష్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లింగంపేట : మండల కేంద్రంలోని మైనారిటీ జూనియర్ కళాశాలలో శుక్రవారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులకు వృక్షాల ప్రాధాన్యతను వివరించారు. ప్రతి ఒక విద్యార్థి ఐదుమొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీవో నరేష్, ఎస్సై దీపక్ కుమార్‌లు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, కానిస్టేబుల్స్, విద్యార్థులు ఉన్నారు.

నాగిరెడ్డిపేట : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఫారెస్టు రేంజ్ అధికారి వాసుదేవ్ కోరారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులతో కలిసి ఆయన మొక్క లు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతిఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలన్నారు. కార్యక్రమం లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, డిప్యూటీ రేంజ్ అధికారి రవికుమార్, బీట్ అధి కారులు నవీన్, రమేష్, సమీన్ సుల్తాన పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్ : ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎక్సైజ్ సీఐ యాదగిరిరెడ్డి అన్నారు. మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా డీఎల్‌పీవో సత్యనారాయణరెడ్డితో కలిసి ఈతమొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం తమ ఇంటి ఆవరణలో, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటి కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్, ఎక్సైజ్ ఎస్సై శ్రావణ్‌కుమార్, ఏపీవో భిక్షపతి, గంగాధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి నర్సింలు, ఎక్సైజ్ సిబ్బంది షరీఫ్, పాల్గొన్నారు.

అగ్రిటెక్ ఎక్స్‌పో ప్రదర్శనలో స్టాళ్ల పరిశీలన


స్టాళ్లను పరిశీలిస్తున్న గ్రోస్ చైర్మెన్ కాసుల

బాన్సువాడటౌన్ , జూలై 11 (ఆంధ్రజ్యోతి) : తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తేర్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన అగ్రిటెక్ ఎక్స్‌పో ప్రదర్శనలో వివిధ స్టాళ్లను , పలు రకాల వ్యవసాయ యంత్రాలను రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ పరిశీలించారు. ఆయన వెంట ఆగ్రో జనరల్ మేనేజర్ యానుస్ , తదితరులున్నారు.

కొత్త లుక్..

నిత్యం పంచకట్టుతో కనిపించే రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు , బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ప్యాంటు , షర్టుతో నయా లుక్‌లో కనబడ్డారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాయకులు , అధికారులు , అధ్యాపకులు , విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. శీనన్న నయా లుక్ అదిరిందంటూ చర్చించుకున్నారు.

బీర్కూర్‌లో ప్రపంచ జనాభా దినోత్సవం


బీర్కూర్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

బీర్కూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతి బాపూలే బిసి గురుకుల పాఠశాలలో శుక్రవారం మేరా యువ భారత్ సేవా సంఘం, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ ప్రపంచ జనాభా రోజురోజుకు పెరుగుతుందన్నారు. జనాభాకు అనుగుణంగా భూమి మాత్రం పెరగడం లేదన్నారు. జనాభా పెరుగుదల వల్ల లాభ, నష్టాలు రెండూ ఉన్నాయన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసి అధిక దిగుబడి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్, వైస్ ప్రిన్సిపాల్ అరవింద్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన ర్యాలీ

కామారెడ్డిటౌన్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అర్బన్ పీహెచ్‌సీ వద్ద శుక్రవారం వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డీయంహెచ్‌వో చంద్రశేఖర్‌మాట్లాడుతూ గర్భదారణ సమయనిర్ణయం, సురక్షిత ప్రసవం గురించి చేపట్టాల్సిన చర్యలు వివరించారు.కుటుంబ నియంత్రణ శాశ్వత పద్దతులు,తాత్కలిక పద్దతుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సాయిఈశ్వరి, సిబ్బంది నయిమ్‌ఖాన్,సురేష్, నాగభూషణం, మౌనిక,వలపతి తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో 37 వాహన చోదకులకు జరిమానా

బీర్కూర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ గ్రామ శివారులో శుక్రవారం ఏఎస్సై అమ్మ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. రోడ్డు నిబంధనలు పాటించని 37 వాహన చోదకులకు జరిమానాలు విధించారు. అలాగే మద్యం తాగి వాహనం నడిపిన ఒకరిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. పెండింగ్ చలాన్లు కట్టించినట్లు ఏఎస్సై అమ్మ తెలిపారు.

ఆషాఢ బోనాల పండుగ

భిక్కనూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో అషాఢబోనాల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలు, ఉపాధ్యాయ బృందం బోనాలను తయారి చేసి బ్యాండుచప్పుళ్ల నడుమ అమ్మవారి వేషాధారణలతో, పోతరాజుల విన్యాసాల నడమ ఊరేగింపు నిర్వహించి మహంకాళీ అమ్మవారికి సమర్పించారు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్, ప్రిన్సినాల్ శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి సంవత్సరం అషాఢ బోనాల కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారికి బోనాలను సమర్పించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా తమ పాఠశాల విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాలు తెలియాలన్న ఉద్దేశ్యంతో పాటుగా పిల్లల్లో ఆధ్యాత్మికత, భక్తి భావాన్నిపెంపోందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. వర్షాలు బాగా కురిసి పాడిపంటలతో ప్రజలందరు సఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలికల అమ్మవారి వేషాధారణలు, బాలుర పోతరాజుల విన్యాసాలు, చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల బాల బాలికలకు అవగాహన

నిజాంసాగర్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఆదర్శ పాఠశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ వైద్య ఆరోగ్య శాఖ సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీజనల్‌లో వ్యాధులపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. సాధన పాఠశాల ఉపాధ్యాయ బృందం, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఉన్నారు.

రామారెడ్డి ఎంపీడీవోగా నాగేశ్వర్

రామారెడ్డి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి ఎంపీడీవోగా కె. నాగేశ్వర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు మెదక్ జిల్లా శివంపేట ఎంపీడీవోగా పనిచేసి రామారెడ్డికి బదిలీపై రావడంతో ఇంచార్జి ఎంపీడీవో ఏలేటి తిరుపతిరెడ్డి ఆయనకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలిపారు.


ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

దారిని మూసివేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వినతి

భిక్కనూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలకేంద్రంలో వ్యవసాయ బావులవద్దకు వెళ్లడానికి గత 30సంవత్సరాల నుండి ఉన్న రోడ్డును మూసివేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం రైతులు తహసీల్దార్ సునీతకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 184 నుండి 191వరకు వ్యవసాయ బావులు ఉన్న వారికి వెళ్లడానికి వీలు లేకుండా కావాలనే ముదాం వెంకటరాములు దారి మధ్యలో జేసీబీతో గుంతను తీసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి అతడిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్దఎత్తున పాల్గొన్నారు.


భిక్కనూరు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని రైతులు అందజేస్తున్న దృశ్యం

వాగులో పడి ఓ మహిళ మృతి

రామారెడ్డి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోసానిపేట్ గ్రామంలో ఓ మహిళ అనారోగ్యంతో వాగులో పడి మృతి చెందినట్లు రామారెడ్డి ఎస్సై లావణ్య పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. పోసానిపేట్ గ్రామానికి చెందిన శనిగరం బాలమణి (65) కడుపునొప్పి, అనారోగ్యంతో బాధపడుతూ గ్రామ శివారులోని పంతులు కుంట వాగులో పడి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. వెంటనే సమాచారం అందుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్సై తెలిపారు. ఈ మేరకు మృతురాలి కుమారుడు శనిగరం రాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు రామారెడ్డి ఎస్సై లావణ్య వివరించారు.

చెట్టుకు ఉరి వేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

రామారెడ్డి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని బట్టు తండా కు చెందిన కొయ్యల ఆశయ్య (60) అనారోగ్యంతో చెట్టుకు ఉరేసుకుని మరణించినట్లు రామారెడ్డి ఎస్సై లావణ్య పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై లావణ్య వివరించారు. మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ మేరకు శుక్రవారం మృతుడి కుమారుడు కొయ్యల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తునట్లు రామారెడ్డి ఎస్సై లావణ్య పేర్కొన్నారు.

శిశువు ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్‌కు అభినందన


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శిశువు

కామారెడ్డిటౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): బిచ్కుంద పోలీసుస్టేషన్ పరిధిలో పనిచేస్తున్న పీసీ యాదగిరి శుక్రవారం శిశువుప్రాణాలను కాపాడడంతో ఆయనను ఎస్పీ రాజేష్‌చంద్ర అభినందించారు. పీసీ పెద్దదేవాడ గ్రామశివారులోని బిచ్కుంద-బాన్సువాడ బ్రిడ్జి వద్ద రోడ్డు పక్కన ఒక నవజాత శిశువు(ఆడపిల్ల)ని గుర్తుతెలియని వ్యక్తులు వదిలేశారని గమనించాడు. వెంటనే స్పందించిన పీసీ యాదగిరిశిశువు ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో పుల్కల్ పీహెచ్‌సీకి వెంటనే తర లించి మరల అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం బాన్సువాడ ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్పీ రాజేష్ చంద్ర తక్షణ స్పందనకు గాను పీసీ యాదగిరిని అభినందిస్తున్నట్లు తెలిపారు.

మాస్టర్ ప్లాన్ రద్దుపై సీఎం, సుప్రీంకోర్టు న్యాయమూర్తికి యువకుడి లేఖ

సదాశివనగర్, జూలై 11(ఆంధ్రజ్యోతి): మాస్టర్ ప్లాన్‌లోని ఇండస్ట్రీయల్ జోన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ గ్రామానికి చెందిన మోసర్ల శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయాధికారికి లేఖ రాసి రిజిస్టర్ పోస్టు చేశాడు. జీవోఎంఎస్ నెంబర్ 199ను తక్షణమే రద్దు చేయాలని, ఈ జీవోతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎందుకు స్పందించడం లేదని ఆ లేఖలో పేర్కొన్నారు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేసినా, దీక్షలు చేపట్టినా ఎందుకు స్పందించడం లేదన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మాస్టర్‌ప్లాన్ జీవోని రద్దు చేయాలన్నారు. జీవోరద్దు కాకుంటే భవిషత్తులో రైతులు ఇబ్బంది పడే పరిస్థితి నెలకొందని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ జీవోపై ఎలా స్పందిస్తుందో వేచిచూడాల్సిందే మరి.

బీఎల్‌వోలు విధులు సక్రమంగా నిర్వహించాలి

నాగిరెడ్డిపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పోలింగ్‌స్టేషన్‌లో బీఎల్‌వోలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి అన్నారు. నాగిరెడ్డిపేట మండల బీఎల్‌వోలకు శుక్రవారం స్థానిక రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆర్డీవో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్‌వోలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్టుల అందజేత

సదాశివనగర్, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్వరాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతిలో అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థి దివ్య శుక్రవారం పాఠశాలలోని విద్యార్థులకు రూ.10వేల విలువ కలిగిన టీషర్టులను పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ నా లాగా ప్రతిఒక్కరూ బాగా చదివి ఉన్నత చదువులలో స్థానం సంపాదించుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ రాజారెడ్డి, కోశాధికారి రాజులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి రిమాండ్

భిక్కనూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం భిక్కనూరుకు చెందిన చెట్లపల్లి రవి ఇంట్లో బుధవారం చోరీ జరగగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తుండగా, తమ సిబ్బంది భిక్కనూరు పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా చెట్లపల్లి సాగర్ అనుమానాస్పదంగా వెళ్తుండగా పట్టుకుని విచారించగా వేణు ఇంట్లో చోరీ చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు అతడిని జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

భిక్కనూరు తహసీల్దార్‌కు సన్మానం


భిక్కనూరు తహసీల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు తహసీల్దార్ సునీతను మండలంలోని రామేశ్వర్‌పల్లి బీజేపీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను తహసీల్దార్ దృష్టికి నాయకులు తీసుకెళ్లగా పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు విలాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, మండల కార్యదర్శి ఏకనాథ్, సోసైటీ డైరెక్టర్ రాజేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే తప్పుడు కేసులో ఇరికించారు

(5వ పేజీ తరువాయి)

వెళ్లి పోలీసులకు చూపించానని తెలిపారు. ఆ తర్వాత రూరల్ సీఐ రామన్ తన ఇంటికి వచ్చి ప్రైవేట్ వాహనంలో ఎస్పీ సార్ తీసుకురమ్మంటున్నాడని చెప్పి వాహనం ఎక్కించుకుని అక్కడి నుంచి బాన్సువాడకు తరలించారని ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నిస్తే మిమ్మల్ని పేలుడు పదార్థాల నిల్వ కేసులో అరెస్టు చేస్తున్నామని తెలిపారన్నారు. అక్కడ వైద్య పరీక్షలు చేయించిన తర్వాత బిచ్కుందలోని మెజిస్ట్రేట్ వద్దకు తరలించి అక్కడి నుంచి సబ్ జైలుకు తరలించారని తెలిపారు. పైగా తాను పారిపోతుంటే అశోక్‌నగర్‌లో పట్టుకున్నట్లు ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారని తెలిపారు. తనపై తప్పుడు కేసులు నమోదు చేసిన ప్రతీ ఒక్కరిపై న్యాయపరంగా పోరాడుతామని తెలిపారు. అదేవిధంగా కామారెడ్డి నియోజకవర్గంలోని నాయకులు మీపై ఫిర్యాదు చేశారని ప్రశ్నించడంతో తాను పార్టీలో అందరికీ సమాన గౌరవం ఇస్తూ వచ్చానని ఎక్కడా పార్టీ గీత దాటలేదని తెలిపారు. హైకమాండ్ ఏదైన తనను వివరణ కోరితే సమాధానం ఇస్తానని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఉరుదొండ రవి, సలీం, పిడుగు సాయిబాబా, పంపరి శ్రీను, రంగ రమేష్‌గౌడ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

